ChimataMusic.com

# జాబిల్లి చూసేను నిన్ను నన్ను..

**చిత్రం: మహాకవి క్షేత్రయ్య (1976)**

**పాడినవారు: P సుశీల, రామకృష్ణ**

**గీతరచయిత: దాశరథి**

**సంగీతం: ఆది నారాయణరావు**

---

**పల్లవి:**

జాబిల్లి చూసేను నిన్ను నన్ను..

ఓయమ్మో..

నాకెంత సిగ్గాయె బావా..బావా..నను వీడలేవా??

పొదరిల్లు పిలిచేను నిన్ను నన్ను..

ఓయబ్బో..

నీకింత సిగ్గేల బాలా..రావా..నను చేరరావా??

**చరణం 1:**

ఆ ఆ ఆ..

ఆ ఆకాశ మార్గాన అందాల మేఘాలు పెనవేసుకున్నాయి చూడు..

చిగురాకు సరదాలు చిరుగాలి సరసాలు గిలిగింతలాయేను నేడు..

అందచందాలతో.. ప్రేమబంధాలతో..

జీవితం హాయిగా సాగనీ!!

బాలా.. రావా.. నను చేర రావా??

## చరణం 2:

ఆ ఆ ఆ..

ఆ కొమ్మపై ఉన్న అందాల చిలకలు అనురాగ గీతాలు పాడేను..

సిరిమల్లె ఒడిలోన చిన్నారి తుమ్మెద మైమరచి కలలందు కరిగేను..

ముద్దు మురిపాలతో.. భావ రాగాలతో..

యవ్వనం పువ్వులా నవ్వనీ॥

బావా.. బావా.. నను వీడలేవా??

## చరణం 3:

ఆ ఆ ఆ..బంగారు చెక్కిళ్ళూ పొంగారు పరువాలు కొనగోట మీటులే కోరేను..

నీ లేత అధరాలు,ఎంతంత మధురాలు, ఈనాడు నా సొంతమాయేను..

దేవి దీవించెను.. స్వామి వరమిచ్చెను..

ఇద్దరం ఏకమౌదాములే॥

బాలా.. రావా.. నను చేర రావా??

జాబిల్లి చూసేను నిన్ను నన్ను..

ఓయబ్బో..

నాకెంత సిగ్గాయె బావా.. బావా.. నను వీడలేవా??

పొదరిల్లు పిలిచేను నిన్ను నన్ను..

ఓయమ్మో..

నీకింత సిగ్గేల బాలా..రావా..నను చేర రావా??

ఆ ఆహాహా ఆహాహ్..ఆ ఆ ఆ ఆ ఆహా హాహ్..

ఆ ఆహాహా ఆహాహ్..ఆ ఆ ఆ ఆ ఆహా హాహ్..